ASBL
LOFT
TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

మార్చి, 2024 సంపుటి 13, సంచిక 10

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc






# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

STARTING AT
₹1.8 Cr

## Nearby Hospitals

- CONTINENTAL HOSPITAL
- LANDMARK HOSPITAL
- HIMAGIRI HOSPITAL
- OMEGA MULTI-SPECIALITY HOSPITAL
- AND MANY MORE




20+
IT Parks

8+
International Schools

11+
Entertainment Zones

| 5 mins from | 10 mins from | 15 mins from | 30 mins from |
|---|---|---|---|
| ORR, ISB Road & Wipro Circle | Hitec City | Raidurg Metro Station | Airport |

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761

మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
మార్చి, 2024 సంపుటి 13 , సంచిక 10
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT
TS RERA: P02400006761






జోరందుకున్న ఆటా కన్వెన్షన్ కార్యక్రమాలు 9వ పేజీలో...




బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒకటే: ప్రధాని మోదీ 4వ పేజీలో...




డల్లాస్‌లో నాట్స్ తెలుగువేడుకలు 10వ పేజీలో...



తానా బోర్డ్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి 11వ పేజీలో...



హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం 12 వ పేజీలో...



తానా ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు 11వ పేజీలో...



9 మే 2024న 'కల్కి 13 వ పేజీలో...



బుచ్చిబాబు సినిమాలో రామ్‌చరణ్ - జాన్వీకపూర్ జంట 13వ పేజీలో...

# సముద్ర గర్భంలో శ్రీకృష్ణుడికి మోదీ ప్రత్యేక పూజలు









అరేబియా సముద్ర గర్భంలోని ద్వారకా నగరాన్ని మోదీ ఇటీవల దర్శించుకుని పూజలు చేశారు. గుజరాత్‌లోని ద్వారక పట్టణ తీరంలో పాంచ్‌కుయి బీచ్ నుంచి స్కూబా డైవింగ్ ద్వారా సముద్ర అడుగు భాగానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి కాసేపు గడిపారు. "సముద్ర గర్భంలో భగవంతుడికి పూజలు చేయడం అద్భుతమైన అనుభూతి! సాక్షాత్తూ దేవుడి సన్నిధిలో గడిపినట్లుగా ఉంది" అన్నారు. తెల్లని డైవింగ్ హెల్మెట్ ధరించి నేవీ సిబ్బంది సాయంతో స్కూబా డైవింగ్ చేస్తూ సముద్రంలోకి చేరుకున్నారు. కృష్ణుడికి పూజలు చేసి నెమలి పింఛాన్ని సమర్పించుకున్నారు. అనంతరం తన అనుభవాన్ని 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఫొటోలను సైతం పంచుకున్నారు. ఇది సాహసం కంటే ఎక్కువని, ఇదొక విశ్వాసమని పేర్కొన్నారు. అనంతరం గుజరాత్‌లో ఒక సభలో మాట్లాడారు. సముద్రంలో ప్రాచీన ద్వారకా నగరాన్ని చేతల్లో తాకగానే, 21వ శతాబ్దపు వైభవోపేత భారతదేశ చిత్రం తన కళ్ల ముందు మెదిలిందని తెలిపారు. సముద్ర గర్భంలో కనిపించిన ద్వారక దృశ్యం దేశ అభివృద్ధి పట్ల తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసిందని వివరించారు. ఆధ్యాత్మిక వైభవంతో కూడిన ప్రాచీన కాలంలో అనుసంధానమైనట్లు భావించానని చెప్పారు. శ్రీకృష్ణుడు మనందరినీ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రాచీన ద్వారకా నగరాన్ని సందర్శించాలన్న తన దశాబ్దాల కల నెరవేరిందని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. గుజరాత్ సముద్ర తీరంలో ద్వారక పట్టణంలోని శ్రీకృష్ణుడి ఆలయంలోనూ మోదీ పూజలు చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒకటే: ప్రధాని మోదీ



బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒకటేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దోచుకోవడం, అబద్ధాలు చెప్పడం జూట్, లూట్ రెండే కుటుంబ పార్టీలకు తెలుసని ఆయన మండిపడ్డారు. ఆదిలాబాద్‌లో జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో మోదీ ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అని తొలుత మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా షెడ్యూల్ రాలేదని, ఇది ఎన్నికల సభ కాదని అభివృద్ధి సభ అని చెప్పారు. సభలో మోదీ మాట్లాడుతూ 'తెలంగాణలో టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిన తర్వాత ఎలాంటి మార్పు రాలేదు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏమీ మార్పు రాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ కుంభకోణం చేస్తే ఆ స్కామ్ ఫైళ్లను కాంగ్రెస్ తొక్కి పట్టింది. మీరు తిన్నారు. మేమూ తింటాం అని కాంగ్రెస్ అంటోంది. మోదీ గ్యారెంటీపై ప్రస్తుతం దేశంలో చర్చ జరుగుతోంది. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. వేల కోట్ల అభివృద్ధి పనులకు ఇవాళ శంకుస్థాపన చేసుకున్నాం. దేశంలో అభివృద్ధి ఉత్సవం జరుగుతోంది. తెలంగాణప్రజల మధ్య ఈ ఉత్సవం జరుపుకోవడానికి నేను ఇక్కడికి వచ్చా. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి ఉత్సవం చేస్తోంది. ఈ పదిహేను రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో రెండు ఐఐటీలు, 3 ఐఐఎంలు, ఒక్క ఐఐఎస్, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం. ఇప్పుడు చెప్పండి ఇది అభివృద్ధి ఉత్సవం అవునా కాదా.. ఎన్నికలు వచ్చినపుడు ఎన్నికల గురించి చూసుకుందాం. నిన్న మంత్రి వర్గం, అధికారులు అందరం కలిసి రోజంతా వికసిత్ భారత్ గురించి చర్చించాం. వికసిత్ భారత్‌పై 15 లక్షల మంది ప్రజలు తమ సూచనలు చేశారు. ఇప్పటికి 3 వేల సమావేశాలు పెట్టాం. 11 లక్షల మంది వికసిత్ భారత్‌లో భాగస్వాములయ్యారు. తెలంగాణలోని గ్రామగ్రామంలో యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు అందరూ కలిసి అబ్ కీ బార్.. చార్ సౌ పార్ అని నినదిస్తున్నారు. అబ్ కీ బార్ నాలుగు వందలపైన.. బీజేపీకి ఓటు వెయ్యాలి. రాంజీగోండు, కొమురం భీములు పుట్టిన భూమి ఇది. వాళ్లు స్వాతంత్రం కోసం పోరాడారు. బీజేపీ రాకపోతే ఆదివాసి మహిళ దేశానికి రాష్ట్రపతి అయ్యేదా. భగవాన్ బిర్సాముండా పుట్టినరోజును అధికారికంగా జరుపుకునే వాళ్లమా.

హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ట్రైబల్ మ్యూజియమ్‌కు రాంజీ గోండు పేరు పెడుతున్నాం. కుటుంబ పార్టీలకు ఇది సహించదు. మేం జాతి కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా వారు అడ్డుపడుతున్నారు. బీజేపీ ఆదివాసిల కోసం పనిచేస్తోంది. ఆదివాసీల కోసం బీజేపీ పీఎంజన్‌మన్‌యోజన ప్రారంభించింది. తెలంగాణలో సమ్మక్కసారక్క ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. మోదీకి గ్యారెంటీపై దేశంలో ప్రస్తుతం చర్చ నడుస్తోంది. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తి అయ్యే గ్యారెంటీ. తెలంగాణ రైతుల కోసం పసుపు బోర్డు ఇచ్చాం. పసుపు రైతులకు అన్ని రకాల మద్దతు ఇస్తాం. తెలంగాణకు ఒక మెగాటెక్స్‌టైల్ పార్కు ఇచ్చాం. నా జీవితం తెరిచిన పుస్తకం.

నేను చిన్నప్పుడు ఒక కలతో ఇల్లు విడిచిపెట్టా. దేశ ప్రజల కోసం జీవించాలని ఇల్లు విడిచిపెట్టా. మీ కలల కోసమే నా సంకల్పం. నాకు ప్రత్యేక కలలు ఏమీ లేవు. ఇందుకే దేశంలోని కోట్ల మంది నన్ను వారి కుటుంబ సభ్యుడు అని అనుకుంటారు. 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే. నా దేశం నా కుటుంబం అన్న భావనతో మీ కోసం నేను జీవిస్తున్నా. అందుకే దేశం ఈరోజు నాది మోదీ కుటుంబమే(మై హూ మోదీకా పరివార్) అని చెబుతోంది. అయోధ్య రామ మందిరంలో బంగారు దర్వాజ, మందిరంలోని బంగారు ధ్వజ స్తంభం నిర్మాణంలో తెలంగాణ పాత్ర ఉంది. రామ్‌లల్లా ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఉంటుంది. వికసిత్ తెలంగాణ లక్ష్యాన్ని మేం తప్పకుండా పూర్తిచేస్తాం. రానున్న 25 ఏళ్లలో కష్టపడి దేశాన్ని ప్రపంచంలోనే అగ్ర దేశాల్లో ఒకటిగా తయారు చేయాలి. మీ ఆశీర్వాదం నాకు కావాలి. మీ ప్రేమ కావాలి' అని మోదీ తన ప్రసంగాన్నిముగించారు.

From the House of RADHEY Group

HYDERABAD'S FIRST
KID-VENTURE HOMES

RADHEY skye

2, 3 & 3.5 BHKs
With 1,50,000 Sft Stilt - Amenities



10 Acres | 7 Towers | 1419 Units | 1325 to 2610 Sft

9513 08 08 08

WHERE THE
LUXURIOUS MELODY OF
LIFE BEGINS

RAAGA

4 & 5 BHK Signature Villas
With 50,000 Sft Luxurious Clubhouse




28 Acres | 292 Villas | 220-800 Sqyds | 3756 to 6500 Sft

9100 76 76 76

RADHEY GROUP BUILT ON TRUST

Email: info@radheyconstructions.com
Office Address: Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley, Near Care Hospital,
Gachibowli, Hyderabad, Telangana 500032.

VELIMELA, KOLLUR

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:13 March: 2024 Issue:10

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao


Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా భాగ్యనగరం

## తెలంగాణ ప్రభుత్వ యోచన



తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కీలక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హెచ్‌ఎండీఏ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. హెచ్‌ఎండీఏ పరిధిలోని ప్రాంతాలన్నీ కలిపి ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం లేదా నాలుగువైపులా నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు ఆలోచిస్తోంది. ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలి టీలు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన. ఇలా సాధ్యం కాని పరిస్థితుల్లో నాలుగువైపులా ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ పేరిట నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనలపైనా ఆలోచనలు చేస్తోంది.

కాకపోతే ఇప్పుడున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం పూర్తయిన వెంటనే వాటికి స్పెషలాఫీసర్లను నియమించాలని, అన్నింటి పదవీకాలం ముగిసిన తర్వాత ఈ విలీన ప్రక్రియను ప్రారంభించాలని మున్సిపల్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఇటీవల సమాలోచనలు చేశారు. పదవీకాలం ముగిసిన తర్వాత విలీనం చేస్తే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని యోచిస్తున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిని యూనిట్‌గా తీసుకొని ఒకే గ్రేటర్ సిటీ కార్పొ రేషన్‌గా చేయటం, లేదా సిటీ మొత్తాన్ని 4 కార్పొరేషన్లుగా విభజించడం .అనే అంశాన్ని పరిశీలించాలని మున్సిపల్ శాఖ అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీతో పాటు కొత్తగా ఏర్పడ్డ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోని డివిజన్లకు నిధుల పంపిణీలో అసమానతలున్నాయని విమర్శలున్నాయి. కొన్ని డివిజన్ల పరిధిలో లక్ష మందికిపైగా జనాభా ఉండగా.. కొన్ని కార్పొరేషన్లలోని డివిజన్లలో కేవలం 30 వేల మంది మాత్రమే ఉన్నారు. మౌలిక వసతుల కల్పనకు కేటాయించే నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా కేటాయిస్తే కొన్ని ప్రాంతాలకు లాభం జరిగి, కొన్ని ప్రాంతాలు నష్టపోతున్నాయి. సిటీ విస్తరణకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వసతుల కల్పనకు ఎక్కువ నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే సిటీలో అభివృద్ధి చెందిన డివిజన్లకు తక్కువ నిధులు సరిపోతాయి. వీటన్నింటి దృష్ట్యా గ్రేటర్ హైదరాబాద్ సిటీని ఏకరీతిగా అభివృద్ధి చేసేందుకు ఈ విలీనం ఉపయోగపడు తుందని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

కొత్తగా ఏర్పాటు చేసే కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లను జనాభా ప్రాతిపదికన పునర్విభజించాలని సూచించారు. ఇంచుమించుగా సమాన జనాభా ఉండేలా డివిజన్లను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గాల సరిహద్దులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నారు. అందుకు అవసరమైన పునర్విభజన ప్రక్రియపై ముందుగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశిం చారు. హెచ్‌ఎం డీఏ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)తో పాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ పేట్, మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్లు, మరో 30 మున్సిపాలిటీలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో పెద్దఅంబర్‌పేట, ఇబ్రహీంపట్నం, జల్‌పల్లి, షాద్‌నగర్, శంషాబాద్, తుర్కయాంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, శంకరపల్లి, తుక్కుగూడ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, చౌటుప్పల్, పోచంపల్లి, సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, చేర్యాల, మెదక్ జిల్లాలో తూప్రాన్, నర్సాపూర్ మునిసిపాలిటీలు ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో రెండేళ్ల కిందటే అక్కడున్న మూడు మునిసిపల్ కార్పొరేషన్లను ప్రభుత్వం ఒకే కార్పొరేషన్‌గా విలీనం చేసింది. అక్కడ జరిగిన విలీనం తీరు, అందుకు అనుసరించిన విధానాలను సీఎం మున్సిపల్ శాఖను అడిగి తెలుసుకున్నారు.






# తెలంగాణలో మరో 2 గ్యారంటీల అమలు

## 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్, రూ.500కు సిలిండర్ పథకాలు ప్రారంభం




రాష్ట్రం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నా ఎన్నికల సమయంలో అభయహస్తం కింద ఇచ్చిన హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ విషయంలో తమ చిత్తశుద్ధిని శంకించవద్దని అన్నారు. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ, దుబారా ఖర్చులు తగ్గించుకుని సంక్షేమ పథకాలను ఆర్థిక వెసులు బాటు మేరకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 6 గ్యారంటీలలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో ప్రారంభించారు.

డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లోనే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాం. తెలంగాణ ఇచ్చిన విధంగానే, 2023 సెప్టెంబర్ 17న సోనియాగాంధీ ఆరారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. అందువల్ల ఆర్థికంగా ఎన్ని సవాళ్లు ఎదుర్కొంటున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. కట్టెల పొయ్యి నుంచి వచ్చే పొగతో మహిళల జీవితాలు దుర్భరంగా ఉన్నప్పుడు యూపీఏ ప్రభుత్వం దీపం పథకం తెచ్చింది. అప్పుడు రూ.400 ఉన్న సిలిండర్‌ను మోదీ ప్రధాని అయ్యాక రూ.1200కు పెంచారు. అలా ధర పెరిగిన సిలిండర్‌పై రాయితీ ఇవ్వాలన్న ఆలోచన కేసీఆర్ ప్రభుత్వం చేయలేదు. కానీ ఎన్నికల సందర్భంగా మేం ఈ హామీ ఇచ్చాం. ఆ మేరకు లక్ష మంది మహిళల సమక్షంలో ఈ పథకాన్ని ప్రారంభించాలనుకున్నాం. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అడ్డు రావడంతో సచివాలయంలోనే ప్రారంభిస్తున్నాం. ఇతర సంక్షేమ పథకాలు కూడా అపం. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో దేశానికే రోల్‌మోడల్‌గా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దుతాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు.

'గత ప్రభుత్వానికి అధికారం అప్పగించే సమయానికి తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉంది. కానీ గత పదేళ్లలో అప్పుల కుప్పగా మార్చారు. ఉద్యోగులకు వేతనాలు కూడా అప్పులు తెచ్చి చెల్లించేవారు. ప్రస్తుతం ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తారని దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది. కాంగ్రెస్ హామీలు అమలు సాధ్యం కానివంటూ బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోంది. కానీ మేం హామీలన్నీ కచ్చితంగా అమలు చేసి చూపిస్తాం. అర్హత ఉన్న వారందరికీ మార్చిలో వచ్చే విద్యుత్ బిల్లు జీరో (200 యూనిట్లలోపు వినియోగిస్తే) బిల్లుగా వస్తుంది. ఇందులో ఎలాంటి ఆంక్షలూ లేవు. అయితే వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని ఉండాలి. అర్హత ఉండి దరఖాస్తు చేసుకోని వారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తాం..'అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని, తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ రూ.500 సిలిండర్ అందిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఆయిల్ కంపెనీలకు ముందస్తుగా డబ్బు చెల్లిస్తామని, వారు ఆ తర్వాత లబ్ధిదారుల అకౌంట్లలో వేస్తారని తెలిపారు. మూడేళ్ల సగటు వినియోగం ఆధారంగా ఒక్కో సిలిండర్‌ను రూ.500కు ఇస్తామని వివరించారు. త్వరలోనే కేవలం రూ.500 చెల్లిస్తే.. గ్యాస్ సిలిండర్ అందించేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు. రూ.500కే సిలిండర్ పొందాలంటే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని ఉండాలి. తెల్ల రేషన్‌కార్డు ఉండాలి. మూడేళ్ల సగటు వినియోగం ఆధారంగా రూ.500కు సిలిండర్లు అందజేస్తారు. దరఖాస్తు చేసుకున్న వారి పేరిట ఎల్పీజీ కనెక్షన్ యాక్టివ్‌గా (కనెక్షన్ వినియోగంలో ఉండాలి) ఉండాలి. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందడానికి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని ఉండాలి. తెల్ల రేషన్‌కార్డు కలిగి, ఆధార్‌కార్డు విద్యుత్ సర్వీసు కనెక్షన్‌తో అనుసంధానమై ఉండాలి. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి జీరో బిల్లు వస్తుంది. రేషన్‌కార్డులోని యజమాని పేరు ఉన్న విధంగా ఈ పథకం కోసం విద్యుత్ సర్వీసు కనెక్షన్ పేరును డిస్కమ్‌లు మార్చవు. అలాంటి సర్వీసు ఉన్న వారికి యథావిధిగా బిల్లులు వస్తాయి. ఈ పథకం కింద విద్యుత్‌ను వాణిజ్య అవసరాలకు వాడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారు.








# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ రిలీజ్

లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయబోయే ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసిన ఏఐసీసీ ఎట్టకేలకు క్యాండిడేట్ల ఫస్ట్ లిస్ట్‌ను రిలీజ్ చేసింది.

దేశవ్యాప్తంగా 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుండి నాలుగు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. జహీరాబాద్– సురేష్ షట్కర్, చేవెళ్ల సునీత మహేందర్ రెడ్డి, నల్గొండ – కుందూరు రఘువీర్, మహబూబాబాద్ – బలరాం నాయక్ పేర్లను ఏఐసీసీ అనౌన్స్ చేసింది.

మొత్తం 36 మందితో కూడిన జాబితాలో రాహుల్ గాంధీ, శశిథరూర్, గీతా శివరాజ్ కుమార్, డీకే సురేష్.. వంటి సీనియర్ల పేర్లు ఉన్నాయి. రాహుల్ గాంధీ మరోసారి కేరళలోని వాయనాడ్ నుంచే లోక్‌సభకు పోటీ పడనున్నారు.

తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్– 6, కర్ణాటక– 6, కేరళ– 15, మేఘాలయా–2, నాగాలాండ్–1, సిక్కిం– 1, త్రిపుర– 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కాంగ్రెస్. కర్ణాటకలోని శివమొగ్గ లోక్‌సభ స్థానానికి శాండల్‌వుడ్ స్టార్ హీరో భార్య గీతా శివరాజ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమ్ముడు డీకే సురేష్ లు ఉన్నారు.




# వైజాగ్ నుంచే పాలన: సీఎం జగన్

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత విశాఖపట్నం నుంచే పరిపాలన సాగించనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం కూడా చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రం ఆర్థికంగా సమగ్రాభివృద్ధి చెందాలంటే విశాఖ పరిపాలన రాజధాని కావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఐదేళ్లలో విశాఖ అభివృద్ధికి రూ.లక్ష కోట్ల మేర వ్యయం చేయనున్నట్లు చెప్పారు. అయితే తాను ఏ ప్రాంతానికీ వ్యతిరేకం కాదని, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసమే విశాఖను పరిపాలన రాజధానిగా, శాసన రాజధానిగా అమరావతిని, న్యాయ రాజధానిగా కర్నూలును ప్రతిపాదించామని స్పష్టం చేశారు. ఇప్పటికే కనీస మౌలిక సదుపాయాలున్న విశాఖ నగరంపై కొద్దిగా శ్రద్ధ పెడితే పదేళ్లల్లో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలతో పోటీపడుతుందన్నారు. 'విజన్ విశాఖ' సదస్సులో భాగంగా విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 2 వేల మందికిపైగా పారిశ్రామిక, వాణిజ్య వర్గాలతో సీఎం జగన్ సమావేశ మయ్యారు.

'ఏపీ డెవలప్‌మెంట్ డైలాగ్ విత్ సీఎం'అంశంపై ప్రసంగించి విజన్ విశాఖ డాక్యుమెంటరీని తిలకించారు. రానున్న ఐదేళ్లలో విశాఖ అభివృద్ధి ప్రణాళికతో కూడిన 'విజన్ విశాఖ'పుస్తకాన్ని ఆవిష్కరించారు. పరిపాలన రాజధాని విశాఖలో ఐకానిక్ కన్వెన్షన్ సెంటర్, అంతర్జాతీయ స్టేడియంతో పాటు ఐకానిక్ సెక్రటేరియట్‌ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఐకానిక్ సెక్రటేరియట్ భవన నమూనాను కూడా సీఎం జగన్ ఆయన ఆవిష్కరించారు.

# మహిళలకు ప్రోత్సాహం అవసరం...వెంకయ్య నాయుడు




తిరుపతిలో రాష్ట్రీయ సేవా సమితి ఆధ్వర్యంలో పీఎల్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాస్ అధినేత మునిరత్నం స్మృతికి నివాళి అర్పించారు. అనంతరం ఆయన రాస్ అందిస్తున్న సేవలు కొనియాడారు. ప్రతి జిల్లాలోనూ ఇలాంటి సంస్థలు సేవలందించాలన్నారు. మహిళా సాధికారతతోనే అభివృద్ధి జరుగుతుందని, ఆ దిశగా విధానాల్లో మార్పులతో పాటు సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం అత్యంత అవశ్యకమని మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ భూషణ్ అవార్డు గ్రహీత ముప్పవరపు వెంకయ్య నాయుడు తెలిపారు. ఈ వేదిక నుంచి పలువురు మహిళలకు స్వయం ఉపాధి కోసం రుణాలందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వెంకయ్య నాయుడును ఘనంగా సత్కరించారు. ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి, సహస్ర అవధాని మేడసాని మోహన్, రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం, అధ్యక్షుడు సుందర వడివేలు, ఉపాధ్యక్షుడు చిరంజీవి, డైరెక్టర్లు నాగరాజు, మోహన్, శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, యువరాజు, ప్రసాద్, భాను, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# మెట్రో నగరాలకు దీటుగా తిరుపతి అభివృద్ధి



దేశంలోని పెద్దపెద్ద మెట్రో నగరాలతో పోటీ పడేలా తిరుపతిని అభివృద్ధి చేశానని డిప్యూటీ మేయర్, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. గతంలో ఎప్పుడూ జరగనంతగా తిరుపతి నగరంలో అభివృద్ధి చేసి రూపురేఖలే మార్చానని చెప్పారు. స్థానిక ప్రజలతో భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఇంతవరకు ఏ నాయకుడు అందించలేని విధంగా రూ.3.4 లక్షల కోట్లను సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి వేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుందామని అభినయ్ పిలుపునిచ్చారు. జగనన్న అధికారంలో ఉంటే ప్రతి పేదవాడు గుండెపై చెయ్యి వేసుకుని ధైర్యం జీవించగలడన్నారు. తిరుపతిలో పుట్టి పెరిగిన వ్యక్తిగా తనకు ఈ ప్రాంతం మీద ఎంతో మమకారం ఉందని, ఈ కారణం ఈ సారి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని 22ఏని రద్దు చేయించినట్టు గుర్తుచేశారు. తిరుపతిలో నివాస స్థలాలకు చట్టబద్ధత కల్పించామని చెప్పారు. దేశంలోనే మరెక్కడా జరగనంత అభివృద్ధి తిరుపతిలో జరిగిందన్నారు. 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్‌లు, స్లిప్ వేలు వేశామని, మరో 12 రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రూ.14 కోట్లు వెచ్చించి, తిరుపతి నగరాన్ని నేర రహిత నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

# జోరందుకున్న ఆటా కన్వెన్షన్ కార్యక్రమాలు

ఆటా కన్వెన్షన్ 2024 ఈ సారి అట్లాంటాలో జూన్ 7 నుంచి 9 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా, సర్వ జనులకు ఉపయుక్తంగా జరగబోతున్నది. పోయిన సంవత్సరం నుండే మొదలైన ఏర్పాట్లు, ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. ఎన్నో ప్రాంతాలలో ఫండ్ రైజింగ్, కిక్ ఆఫ్ మీటింగులు జరిగాయి. అధ్యక్షురాలు మధు బొమ్మినేని, కన్వీనర్ కిరణ్ పాశం నాయకత్వంలో కోర్ కమిటీ శ్రీధర్ తిరుపతి, డైరెక్టర్ అనిల్ బొద్దిరెడ్డి, నేషనల్ కోఆర్డినేటర్ సాయి సూదిని, కో కన్వీనర్ ప్రశాంతి ఆసిరెడ్డి, కో కోఆర్డినేటర్ ప్రశీల్ గూకంటి, కో డైరెక్టర్ శ్రీనివాస్ శ్రీరామ ఆధ్వర్యంలో దాదాపు 70 కమిటీలలో 300 మందికి పైగా వాలంటీర్లు అవిశ్రాంతంగా పాటు పడుతున్నారు. వీరందరూ వారానికి ఒక్కసారి ఇన్ పర్సన్ మరియు ఆన్లైన్ మీటింగుల ద్వారా కలుస్తూ, గతిని, ప్రగతిని పరిశీలిస్తూ, సూచనలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు, ఉత్సాహవంతులైన గాయనీ గాయకులకు అత్యంత ప్రోత్సాహకరంగా నువ్వా నేనా అన్నట్టు సాగే 'ఝుమ్మంది నాదం' పాటల పోటీలు పలు నగరాలలో నిర్వహిస్తున్నారు. సయ్యంటే సై అన్నట్టుగా సాగే 'సయ్యంది పాదం' సరే సరి. కాలు కదుపుదాం, ప్రైజ్ గెలుద్దాం అనుకుంటున్నారా, ఇకనేం, నమోదు చేసుకోండి. ఎన్నో అమెరికన్ సిటీస్ లో జరుగుతుంది. వనితలకు, మగవారికి, యువతకు ఆత్మ విశ్వాసాన్ని, మనోధైర్యాన్ని ఇచ్చే బ్యూటీ పెజంట్ కూడా చాలా చోట్ల నిర్వహించనున్నారు. చాలామంది వేసవి సెలవల్లో ఇండియా వెళుతూ ఉంటారు. ఆటా కన్వెన్షన్ వల్ల ఎంతో మంది జూన్ 2వ వారం లేక ఆ తర్వాత వెళ్లేట్లుగా తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. మీరు కూడా ఈ గొప్ప కార్యక్రమంలో పాలు పంచుకోండి, విజ్ఞాన వినోదాలలో భాగంకండని నిర్వాహకులు కోరారు.

















# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి .. గల్ఫ్‌లో ప్రవాసీయులు ఘన స్వాగతం

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలో ప్రజాదరణ పొందుతోందని, విదేశాలలో నివాసముంటున్న తాము కూడా ప్రభుత్వానికి మద్దతునిస్తూ ప్రభుత్వ పని తీరును ఆసక్తిగా గమనిస్తున్నామని తెలంగాణ ప్రవాసీయులు పేర్కొన్నారు. వ్యక్తిగత కార్యక్రమం కోసం బహ్రెయిన్ వెళ్లిన రెవెన్యూ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రవాసీ ప్రముఖుడు, ఖమ్మం జిల్లాకు చెందిన చెల్లంశెట్టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రవాసీయులు స్వాగతం పలికారు. గల్ఫ్‌లో జరుగుతున్న తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడి వివాహంలో పాల్గొనడానికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి బహ్రెయిన్‌కు వెళ్లారు. ?ఖమ్మం జిల్లా కరివారిగూడెంకు చెందిన హరిప్రసాద్ బహ్రెయిన్‌లో స్థిరపడ్డారు.

# తానా ఎన్నిక కథ సుఖాంతం

## కొత్త సభ్యుల ఎన్నికకు బోర్డ్ ఆమోదముద్ర




తాజాగా జరిగిన బోర్డ్ సమావేశంలో ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను తోసిపుచ్చుతూ, కొత్తగా ఎన్నికైన బోర్డ్ సభ్యులను, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల నియామకాలకు బోర్డ్ ఆమోదముద్ర వేసింది. మార్చి 1వ తేదీ నుంచి కొత్త బోర్డ్, పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరిస్తారని ప్రస్తుత తానా బోర్డ్ చైర్మన్ హనుమయ్య బండ్ల సభ్యు లకు పంపిన లేఖలో పేర్కొన్నారు. 29వ తేదీన బోర్డ్ సమావేశం జరిగిందని, అందులో ఎన్నికల ఓటింగ్ పై వచ్చిన ఫిర్యాదులపై చర్చించి వాటిని తోసిపుచ్చడంతోపాటు, ఎన్నికల కమిటీ పంపిన రిజల్ట్‌ను పరిగణ లోకి తీసుకుంటూ, కొత్తగా ఎన్నికైన సభ్యుల ఎన్నికు అధికారికంగా బోర్డ్ ఆమోదముద్ర వేసినట్లు హనుమయ్య బండ్ల తాను పంపిన లేఖలో తెలియజేశారు. బోర్డ్ ఆమోదముద్ర వేయడంతో ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా నరేన్ కొడాలితోపాటు ఆయన టీమ్ బాధ్యతలను చేపట్టినట్లయింది.

# డల్లాస్‌లో నాట్స్ తెలుగువేడుకలు




అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ మార్చి నెలలో డల్లాస్ లో తెలుగు వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. మార్చి 15, 16 తేదీల్లో అలెన్ ఈవెంట్ సెంటర్( క్రెడిట్ యూనియన్ ఆఫ్ టెక్సాస్) వేదికగా ఈ వేడుకలు నిర్వహించనున్నట్టు నాట్స్ అధ్యక్షులు బాపయ్య చౌదరి(బాపు)నూతి తెలిపారు. ఈ వేడుకల్లో ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ఈ వేడుకల ద్వారా వచ్చే నిధులను తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవ కార్యక్రమాలకు వెచ్చిస్తామని బాపు వివరించారు.

ఇప్పటికే నాట్స్ దిగ్విజయంగా నిర్వహిస్తున్న నాట్స్ హెల్ప్ లైన్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, నల్లమల అటవీ ప్రాంతంలో నిరుపేద మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తూ చేపట్టిన కార్యక్రమాలను సవివరంగా బాపు నూతి తెలిపారు. నాట్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు, డాల్లాస్ తెలుగు వేడుకల కన్వీనర్ రాజేంద్ర మాదాలతో పాటు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రచించిన నాట్స్ వాలంటీర్లు, కమిటీ సభ్యులకు బాపు నూతి కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 15,16 తేదీల్లో నాట్స్ తెలుగు వేడుకలతో పాటు మార్చి 15న జరిగే బోర్డు సమావేశం కోసం భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

సాంస్కృతిక ప్రదర్శనల తో పాటు, మహిళల సాధికారత కార్యక్రమాలు, వ్యాపార చర్చలు, సాహిత్య కార్యక్రమాలు వంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు ఈ తెలుగువేడుకల్లో ఉంటాయని కార్యదర్శి రవి తాండ్ర వివరించారు. అన్ని వయసుల వారిని ఆకట్టుకునేలా కార్యక్రమాలు ఉంటాయని యువతకు సరదా, కుటుంబాలకు కలయిక, సీనియర్లకు గౌరవం.. ఇవన్నీ కలగలిసిన కార్యక్రమాలు డాల్లాస్ తెలుగు వేడుకల్లో అందరిని అలరిస్తాయని తెలిపారు. ఈ తెలుగువేడుకలకు అందరికి ప్రవేశం పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు.

స్థానిక తెలుగు విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు, కళాశాల విద్యార్థుల ప్రత్యేక నృత్యాలు ఇలా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాల ఈ వేడుకల్లో ఉంటాయని డల్లాస్ తెలుగు వేడుకల సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు కావ్య కసిరెడ్డి వివరించారు. డాల్లాస్ తెలుగు వేడుకలు కేవలం సరదా ఆటలు పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనాలకు మాత్రమే పరిమితం కాదు భారతదేశం నుండి విశిష్ట అతిథులు, కళాకారులు, సామాజిక సేవకులు... ఇలా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డల్లాస్ తెలుగు వేడుకలకు హాజరు కానున్నారని తెలిపారు. తెలుగు ప్రముఖులతో మాట్లాడే అవకాశం, విజ్ఞానం పంచుకునే అవకాశం ఉంటాయని అన్నారు. తెలుగు వేడుకల్లో క్రియాశీలకంగా పనిచేయటానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సేవకులు, కమిటీ సభ్యులందరితో కలిసి జాతీయ కోఆర్డినేటర్ కవిత దొడ్డా ఫోటో సెషన్‌ను నిర్వహించారు. ఇది కేవలం ఒక ఫోటో సెషన్ కాదు, సమష్టి కృషికి గౌరవం, కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చే గొప్ప కార్యక్రమమని ఆమె తెలిపారు. డల్లాస్ తో పాటు అమెరికాలో ఉండే తెలుగువారంతా ఈ వేడుకల్లో పాలుపంచుకోవచ్చని కవిత దొడ్డా అన్నారు. అరుదైన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఈ వేడుకలకు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. కార్తీక్ లైవ్ కన్సర్ట్ ఏర్పాటు చేశారు. హీరోయిన్ అంజలితోపాటు పలువురు కళాకారులు ఈ వేడుకలకు వస్తున్నారు.

## ఘనంగా స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 5వ వార్షికోత్సవం



స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ వారు 2024 మార్చ్ 3న 5 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య వై. రెడ్డి శ్యామల, పీఠాధిపతి, భాషాభివృద్ధి పీఠం, డైరెక్టర్ ఐ/సి, అంతర్జాతీయ తెలుగు కేంద్రం, పొట్టి శ్రీరాములు, తెలుగు విశ్వవిద్యాలయం గారు విచ్చేసి తెలుగు భాష మన దైనందిన జీవితానికి ఎంతో ముఖ్య మైనది అని వివరించారు అన్నమయ్య పద మాధుర్యం గురించి మాట్లాడుతూ వీరు శ్రీమతి శేషుకుమారి గారి గానం, శ్రీమతి ప్రత్యూష గారి నాట్యాలను మేళ వించి మధుర మైన భావనతో ప్రేక్షకులను మైమరపింప చేశారు.. ఈ కార్యక్రమానికి STS వైస్ ప్రెసిడెంట్ శ్రీ జ్యోతీ శ్వర్ గారు, TAS (మనం తెలుగు ) అసోసియేషన్ అనిత రెడ్డి గారు, శ్రీ సాంస్కృతిక కళా సారథి రత్న కుమార్ గారు, కమల క్లబ్ అధ్యక్షులు,సారీ కనెక్షన్ అడ్మిన్ పద్మజ నాయుడు గారు, మగువ మనసు అడ్మిన్ ఉష గారు, సింగపూర్ తెలుగు వనితలు అడ్మిన్స్ శ్రీ క్రాంతి, జయ, ప్రత్యూష , సింగపూర్ సుమన్ టీవీ అరుణ గారు ఇంకా పలువురు సింగపూర్ తెలుగు కమ్యూనిటీ వ్యవస్థాపకులు హాజరు కావటం విశేషం.

## ఇండో గల్ఫ్ త్రోబాల్ టోర్నమెంట్ విజేత అమెరికా టీమ్



ఫిబ్రవరి 23వ తేదీన బహ్రెయిన్‌లో జరిగిన ఇండో గల్ఫ్ 2024 త్రోబాల్ ఛాంపియన్ షిప్ లో అమెరికా మహిళా టీమ్ స్పోర్ట్ దివస్ జట్టు విజేతగా నిలిచింది. ఈ ఇంటర్నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ ను ఇంటర్నేషనల్ త్రోబాల్ ఫెడరేషన్‌తో కలిసి ది ఇండియన్ క్లబ్ నిర్వహించింది. ఈ టోర్నమెంట్‌లో 7 టీమ్‌లు పాల్గొన్నాయి. బహ్రెయిన్ నుంచి 4 టీమ్‌లు, అమెరికా, ఇండియా, సౌదీ నుంచి ఒక్కొక్క టీమ్ పాల్గొంది. సెమిఫైనల్ పోటీల్లో సౌదీతో తలపడి విజేతగా నిలిచి, ఫైనల్‌లో ఇండియా టీమ్‌తో పోటీపడి విజేతగా అమెరికా మహిళా టీమ్ నిలిచింది. ఫైనల్ పోటీల్లో విజయం సాధించడంతో యుఎస్ఎ స్పోర్ట్ దివస్ టీమ్‌ను టోర్నమెంట్ విజేతగా ప్రకటించారు. వసంత కావూరి, కావ్య వుర్రాకుల, నిత్య సౌందరరాజన్, షబ్నం సంసుద్దీన్, సాయి లక్ష్మి గార్లపాటి, సృజన కుంచి, గౌతమి యలవర్తి ఈ టీమ్‌లో ఉన్నారు. తానా సెక్రటరీ రాజా కసుకుర్తి, తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని ఈ టీమ్‌ను స్పాన్సర్ చేసిన సంగతి తెలిసిందే. విజేతగా నిలిచిన తరువాత టీమ్ సభ్యులు తమను స్పాన్సర్ చేసిన తానా నాయకులకు ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# తానా బోర్డ్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)లో ప్రతిష్టాత్మకమైన బోర్డ్ చైర్మన్ పదవికి డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి గారిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ రాత్రి జరిగిన బోర్డ్ సమావేశంలో బోర్డ్ చైర్మన్ ను, కార్యదర్శిని, కోశాధికారిని సభ్యులు ఎన్నుకున్నారు. బోర్డ్ కార్యదర్శిగా శ్రీమతి లక్ష్మి దేవినేని గారు, కోశాధికారిగా శ్రీ జనార్దన్ (జానీ ) నిమ్మలపూడి గారు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి ప్రపంచ ప్రతిష్టాకరమైన టెక్సాస్ చిల్డ్రన్స్ హాస్పటిల్ లో పీడియాట్రిక్ కార్డియో వాస్క్యులర్ అనస్థీషియాలజీ విభాగంలో డాక్టర్ శ్రీనివాస్ గారు సేవలందిస్తున్నారు. అలాగే బేలర్ కాలేజీ అఫ్ మెడిసిన్ లో వైద్య విద్యని బోధిస్తున్నారు. గతంలో తానా బోర్డు కార్యదర్శి గా మరియు ప్రతిష్టాకరమైన తానా- బసవతారకం ప్రాజెక్ట్ కి ముందు ఉండి మార్గదర్శకాలతోపాటు కోటి రూపాయిల నిధిని సమకూర్చి బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కి వైద్య పరికరాల కొనుగోలుకు తానా ఫౌండేషన్ తరుపున అందించటంలో ముఖ్య భూమిక పోషించారు. అలాగే సనాతన హిందూ ధార్మిక కార్యక్రమాలు అయిన వేద పాఠశాలలు, గోశాలలు, గురుకులాల మరియు దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక వనరులు సమకూర్చటంతో పాటు విశేష సేవలందిస్తున్నారు.

బోర్డు కార్యదర్శిగా ఎన్నికైన శ్రీమతి లక్ష్మి దేవినేని గారు గతంలో తానా బోర్డు కోశాధికారిగా, న్యూ జెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ గా, విమెన్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ గానే కాకుండా 23వ తానా మహా సభలలో పలు కమిటీలలో ఆమె సేవలందించారు .

బోర్డు కోశాధికారిగా ఎన్నికైన జనార్దన్ నిమ్మలపూడి గారు గతంలో 21వ తానా మహాసభల కార్యదర్శిగా, కాపిటల్ రీజియన్ కోఆర్డినేటర్ గానే కాకుండా కాన్సర్ అవగాహన మరియు నిధుల సమీకరణకోసం ప్రపంచం లో ఎత్తైన కిల్మంజారో పర్వతాన్ని అధిరోహించారు అలాగే ఈ మధ్య జరిగిన 23వ తానా మహాసభలలో ఎన్ టి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ కి కోటి రూపాయల నిధిని సమకూర్చడంలో ప్రత్యేక పాత్ర పోషించారు.

**సమన్వయంతో కార్యక్రమాల నిర్వహణ**

తానా బోర్డు చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి గారు తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు తానా ఫౌండేషన్ ని సమన్వయ పరుచుకుంటూ, సరిఅయిన దిశలో మార్గ నిర్దేశం చేస్తూ తానా సేవలను కమ్యూనిటీకి సమర్థవంతంగా అందేలా కృషి చేస్తానని చెప్పారు. బోర్డు అఫ్ డైరెక్టర్స్ తమ మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా తానా ప్రతిష్టని ఇనుమడింపచేస్తు, తెలుగు వారికి మరింత చేరువ చేయటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కూడా తెలిపారు.

# తానా ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



ఉత్తర అమెరికా తెలుగు సంఘంలో ముఖ్య విభాగమైన ఫౌండేషన్‌కు కొత్త కార్యవర్గం ఎన్నికైంది. ఫౌండేషన్ చైర్మన్‌గా శశికాంత్ వల్లేపల్లి, సెక్రటరీగా విద్యాధర్ గారపాటి, ట్రెజరర్‌గా వినయ్ మద్దినేని, జాయింట్ ట్రెజరర్‌గా కిరణ్ గోగినేని ఎన్నికయ్యారు.

శశికాంత్ వల్లేపల్లి తానాలో మొదటి నుంచి మంచి దాతగా పేరు తెచ్చుకున్నారు. ఎంతోమందికి తానా ద్వారా సహాయాన్ని అందించారు. ఎన్నో ప్రాజెక్టులకు ఆయన ఫండింగ్ కూడా చేస్తున్నారు. అంకితమైన సేవాభావం, అందరితో కలిసిపోయే స్వభావం ఉన్న శశికాంత్ వల్లేపల్లి కాంత్ ఫౌండేషన్ ద్వారా కూడా ఎన్నో సేవా కార్య క్రమాలను చేస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఆయన చేసిన సహాయం మరచి పోలేనిది. తానా ఫౌండేషన్ చేయూత కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వేలాది మంది విద్యార్థుల చదువుకు ఆయన సహాయాన్ని అందించారు. తానా ఫౌండేషన్ ట్రెజరర్‌గాన కార్యదర్శిగా కూడా శశికాంత్ వల్లేపల్లి పనిచేశారు.

విద్యా గారపాటి తానాలో కమ్యూనిటీకి సహాయం అందించేవారిలో మొదటిలైన్‌లో ఉండేమనిషి. కమ్యూనిటీకి ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో తానాలో చేరారు. తానాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అటు అమెరికాలోనూ, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనివారికి సేవలందిస్తున్నారు. తన సొంత నిధుల నుంచి దాదాపు 75,000,00 డాలర్లను ఆయన ఇంతవరకు సేవా కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. అమెరికాలో తానా కాని, నాటా కాని, నాట్స్ లేదా టిటిఎ లాంటి జాతీయ తెలుగు సంఘాలు నిర్వహించే మహాసభలకు వచ్చేవారి దాహాన్ని తీర్చేందుకు లక్షల రూపాయల విలువ చేసే మంచినీటి బాటిళ్ళను అందజేస్తున్నారు. ఇటీవల ఫిలడెల్ఫి యాలో జరిగిన తానా మహాసభల్లో 70,000 వాటర్ బాటిళ్ళను అందజేశారు. తెలుగు రాష్ట్రాల్లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ తో కలిసి తానా ద్వారా క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నిర్వహించి ఎంతోమందికి చికిత్సకు సహాయా న్ని అందించారు. గతంలో తానా పబ్లిసిటీ కమిటీకి ఛైర్మన్‌గా మరియు న్యూజెర్సీ రీజియన్‌కు రీజనల్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు.

వినయ్ మద్దినేని తానా ఎగ్జిక్యూటివ్ కమిటీలోనూ, ఇతర కమిటీల్లోనూ పని చేసి అందరి చేత ప్రశంసలు అందుకున్న మనిషి. ప్రస్తుతం ఫౌండేషన్ ట్రస్టీగా ఉన్నారు. మెట్రో అట్లాంటా ప్రాంతంలో చాలా చురుకైన కమ్యూనిటీ నాయకుడు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా (తామా)కి అధ్యక్షుడిగా, బోర్డు చైర్‌గా కూడా పనిచేశారు. ప్రస్తుతం తానా ఫౌండేషన్‌కి ట్రెజరర్‌గా ఆయన ఎన్నికయ్యారు.

కిరణ్ గోగినేని కూడా తానాలో వివిధ పదవులను చేపట్టారు. అట్లాంటాకు చెందిన ఆయన 2019-2021 మధ్య తానా ప్రాంతీయ ప్రతినిధిగా సేవలందించారు. మెట్రో అట్లాంటా తెలుగు సంఘం(తామా), ఇండియన్ ఫ్రెండ్స్ ఆఫ్ అట్లాంటా తదితర సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తానా ఫౌండేషన్ సభ్యునిగా ఉన్న ప్రస్తుతం ఫౌండేషన్ జాయింట్ ట్రెజరర్ గా ఎన్నికయ్యారు.

# ఒక్కటైన అమెరికా అబ్బాయి.. తెలుగు అమ్మాయి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాలోని పలమనేరులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో అమెరికాకు చెందిన అబ్బాయిని తెలుగు అమ్మాయి హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకుంది. పెద్దపంజాణి మండల పరిషత్తు ఎఓ రేవూరి భాస్కర్, ఉపాధ్యాయురాలు సుమలత రెడ్డి దంపతులకు మీనా అనే కూతురు ఉంది. కూతురు ఇక్కడ ఇంజినీరింగ్ చేసి అమెరికాలోనే ఉంటున్నారు. ఆమె పని చేస్తున్న కంపెనీలో బ్రాడ్‌లీ టెర్రీతో పరిచయం ఏర్పడింది. పరిచయం ప్రేమగా మారడంతో ఇరువైపులా కుటుంబ సభ్యులను ఒప్పించి వివాహం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు కలిసి కుటుంబ సభ్యుల్ని ఒప్పించి ప్రేమపెళ్లి చేసుకున్నారు. వీరి వివాహానికి ఇరు వైపులా బంధువులు వచ్చి ప్రేమ జంటను ఆశీర్వదించారు.




# వేటా ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు

ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను వైభవ ంగా నిర్వహిస్తున్నారు. మార్చి 23వ తేదీన ఫ్రిస్కోలోని ఇండిపెండెన్స్ హైస్కూల్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. సింగర్ సుమంగళి ఈ వేడుకకు స్పెషల్ గెస్ట్‌గా వస్తున్నారు.

# అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి తప్పుకున్న నిక్కీ హేలీ



అమెరికా అధ్యక్ష బరిలో నుంచి భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ తప్పుకున్నారు. రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిగా ట్రంప్‌తో పోటీపడిన ఆమె, రేసు నుంచి వైదొలుగుతున్నట్లుగా ప్రకటించారు. దీంతో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి జో బైడెన్, డోనాల్డ్ ట్రంప్ తలపడనుండటం ఖాయమైపోయింది.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ప్రైమరీ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున డోనాల్డ్ ట్రంప్‌తో నిక్కీ హేలీ, వివేక్ రామస్వామితో పాటు చాలామందే పోటీపడ్డారు. కానీ ప్రైమరీ ఎన్నికలు మొదలైనప్పటి నుంచి మాజీ అధ్యక్షుడు ట్రంప్ టాప్‌లో కొనసాగుతూ వస్తున్నారు. దీంతో ఒకరి తర్వాత ఒకరు వైదొలగడంతో రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్‌నకు పోటీగా నిక్కీ హేలీ మాత్రమే మిగిలారు. ఈ క్రమంలో మార్చి 5వ తేదీన జరిగిన సూపర్ ట్యూజ్ డే రేసులో దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో ట్రంప్‌నే విజయం సాధించారు. ఒక్క వెర్‌మౌంట్ రాష్ట్రంలో మాత్రమే నిక్కీ హేలీ విజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి ఎంపిక కావాలంటే 1215 మంది ప్రతినిధుల మద్దతు కావాల్సి ఉండగా, ట్రంప్‌నకు 995 మంది మద్దతు లభించింది. నిక్కీ హేలీకి 89 మంది మద్దతు మాత్రమే ఉ న్నారు. ఈ క్రమంలోనే సౌత్ కరోలినాలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో హేలీ మాట్లాడుతూ పోటీ నుంచి తప్పుకున్నట్లుగా ప్రకటించారు. తన క్యాంపెయిన్ నిలిపివేయా ల్సిన సమయం వచ్చిందని, దీనికి తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఈ సందర్భంగా నిక్కీ హేలీ తెలిపారు.ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఈ సందర్భంగా నిక్కీ హేలీ తెలిపారు.

# హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం



శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం (వైశాఖ, మాఘ, కార్తీక మాసాల్లో ఏకాదశి, పౌర్ణమి) నాడు ఆచరించిన విశేష శుభ ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాల ద్వారా తెలుస్తోంది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మాఘ మాసం పౌర్ణమి సందర్భంగా హాంగ్‌కాంగ్‌లోని హ్యాపి వ్యాలీ హిందూ టెంపుల్‌లో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య వారు నిర్వహించారు. సమాఖ్య సభ్యులు ఎంతో ఆనందోత్సాహాలతో తమ కుటుంబ సభ్యులతో వచ్చి పూజ చేసుకున్నారని వ్యవస్థాపక అధ్యక్షులు జయ పీసపాటి తెలిపారు. హాంగ్‌కాంగ్‌లో తమలపాకులు వొక్కలు దొరకడం కష్టమని, దొరికిన చాలా ఖరీదని, అయినా ప్రతి సంవత్సరం ఈ పూజకు ఏదో విధంగా మాకు భారత్ దేశం నుంచి మా సభ్యులు ఎవరో ఒకరు వీటిని అందజేస్తున్నారని ఆనందంగా చెప్పారు. ఇక్కడ తెలుగు పురోహితులు లేరని, తమ సభ్యులే ఒకరు పూజ, కథ విధి విధానమంతా చేయిస్తారని, ఈసారి మెరైన్ ఇంజినీరైన శివరాం రాంభట్ల ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారయణ స్వామి పూజను అందరి చేత చేయించారని సంతోషం వ్యక్తం చేశారు. అందరూ ప్రసాద భోజనాల అనంతరం సంతోషంగా తృప్తిగా తిరిగెళ్లారని తెలిపారు.


# బుచ్చిబాబు సినిమాలో రామ్‌చరణ్ - జాన్వీకపూర్ జంట

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్  ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు దర్శకత్వంలో తన 16వ సినిమాను మొదలుపెట్టడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వారికి ఇది మొదటి సినిమా. ఈ మెగా ప్రాజెక్ట్ కోసం ఆస్కార్-విజేత స్వరకర్త రెహమాన్ సంగీతం అందించనున్నారు.

బుచ్చిబాబు యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారని తెలుస్తోంది.  ఈ సినిమాపై కూడా అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఆలస్యం అయినా సరే రామ్ చరణ్ తోనే రెండవ సినిమా చేయాలని ఎదురుచూస్తున్న బుచ్చిబాబు మొత్తానికి ప్రాజెక్టును సెట్స్ పైకి తీసుకు వస్తున్నాడు. హీరోయిన్ గా ఎవరిని తీసుకుంటారు అనే సందేహానికి ఫైనల్ గా చెక్ పడింది. హీరోయిన్ విషయంలో చాలా రకాల గాసిప్స్ వచ్చిన విషయం తెలిసిందే. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను సెలెక్ట్ చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లు ఎన్ని రకాల వార్తలు వచ్చిన కూడా మొదట చిత్ర యూనిట్ సైలెంట్ గానే ఉంటూ వచ్చింది. అయితే ఇప్పుడు అనుకున్నట్లే ఆ బ్యూటీని ఫైనల్ చేసేసారు.  జాన్వి కపూర్ పుట్టినరోజు కావడంతో ఆమెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ ఒక మంచి పోస్టర్ తో ఆమెకు వెల్కమ్ కూడా చెప్పారు.

జాన్వీ ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ తో దేవర సినిమాలో అవకాశం అందుకుంది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమా ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక వెంటవెంటనే అమ్మడు  హీరోలతో ఛాన్సులు





అందుకోవడం విశేషం. ఆమె కెరీర్ కు ఇది మంచి యూ టర్న్ పాయింట్. రామ్ చరణ్ ఎన్టీఆర్ ఇద్దరు కూడా గ్లోబల్ స్టార్స్ గా క్రేజ్ అందుకుంటున్నారు. మరి ఈ సినిమాలు ఎలాంటి క్రేజ్ అందుకుంటాయో చూడాలి.

# 9 మే 2024న 'కల్కి





మహాభారత కాలం నుంచి 2898 ఎడి కాలం వరకూ సాగే కథతో 'కల్కి' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు నాగ్ అశ్విన్.  పాన్ ఇండియన్ ఫాలోయింగ్ ఉన్న తెలుగు స్టార్ ప్రభాస్ ఇందులో నటిస్తున్నారు అనగానే ప్రపంచవ్యాప్తంగా ఒక క్యూరియాసిటీ ఉంటుంది. 'కల్కి 2898 ఎడిలో ప్రభాస్ పాత్రను సరికొత్తగా ఆవిష్కరిస్తున్నారు నాగ్ అశ్విన్. ఈ భారీ సినిమా చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. ప్రస్తుతం ఇటలీలోని సార్డినియా ద్వీపంలో ప్రభాస్ – దిశా పటాని జంటపై ఒక పాటను చిత్రీకరించి తరువాత మిగిలిన భాగాలను పూర్తి చేయడానికి చిత్రబృందం త్వరలో భారతదేశానికి తిరిగి రానుంది. ఈ భారీ–బడ్జెట్ చిత్రంలో విశ్వనటుడు కమల్ హాసన్, బిగ్ బి అమితాబ్ బచ్చన్, పశుపతి, రాజేంద్ర ప్రసాద్ తదితరులు నటిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. దాదాపు 600 కోట్ల బడ్జెట్ తో వైజయంతీ మూవీస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోందని టాక్ ఉంది. ఈ చిత్రం 9 మే 2024న థియేటర్లలో విడుదల కానుంది. ఆ మేరకు రిలీజ్ తేదీపై అధికారికంగా పోస్టర్లను వైజయంతి సంస్థ విడుదల చేసింది.

# ఫారియాతో అల్లరి హీరో!

అల్లరి నరేష్ నూతన దర్శకుడు మల్లి అంకంతో చేస్తున్న చిత్రం ఆ ఒక్కటి అడక్కు. ఇక నరేష్ కు జోడిగా జాతిరత్నాలు ఫేమ్ ఫారియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. ఇక మేకర్స్ ఇటీవల సినిమా రెగ్యులర్ ప్రమోషన్స్ ను ప్రారంభించారు. అల్లరి నరేష్ మరియు ఫరియా అబ్దుల్లా కాంబినేషన్ లో ఉన్న ఫస్ట్ సింగిల్ 'ఓహ్ మేడమ్'ను విడుదల చేశారు. సంగీత సంచలనం ఎస్ఎస్ థమన్ పాటను లాంచ్ చేశారు. హృదయంతో మాట్లాడే ఈ మెలోడీతో ప్రేమను అనుభూతి చెందండి అంటూ మేకర్స్ మంచి కొటేషన్ తో సాంగ్ ను రిలీజ్ చేశారు.  ఈ సినిమాలో అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాల ఇద్దరు కూడా అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకునే విధంగా ఉన్నారు. ఇక సినిమాలో వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, మరియు అరియానా గ్లోరీ ఇతర పాత్రలలో కనిపించబోతున్నారు. మేకర్స్ ముందుగా చెప్పినట్లుగానే ఆ ఒక్కటి అడక్కు సినిమాను మార్చి 22 థియేట్రికల్ గా గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు.







# తెలంగాణ కల్చరల్ సొసైటీ (TCSS) సింగపూర్ ఆధ్వర్యంలో శివాలయాల సందర్శన

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయాల సందర్శన యాత్రను నిర్వహించారు. మార్చి 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి మార్చి 9వ తేదీ ఉదయం 7 గంటల వరకు సింగపూర్‌లో ఉన్న దాదాపు 10 నుంచి 12 ప్రముఖ శివాలయాలను సందర్శించారు. ఈ సందర్శన యాత్రను నిర్వహించడం ఇది రెండోసారి కావడం విశేషం. సింగపూర్‌లోని జురాంగ్ ఈస్ట్-బుకిత్ పంజాంగ్, సెంగ్ కాంగ్, టాంపనీస్-బెడోక్ ప్రాంతాల నుంచి బస్సులను సమకూర్చి భక్తి యాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఈ దేవాలయాల సందర్శన యాత్రలో భాగంగా వివిధ బస్సుల ద్వారా సుమారు 267 మంది భక్తులు వివిధ దేవాలయాలను సందర్శించి ఆ పరమ శివుని దీవెనలు పొందారు. యాత్రలో పాల్గొన్న భక్తులకు శివ సహస్ర నామాల పుస్తకం అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా సింగపూర్‌లో ఉన్న ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బస్సులో భక్తుల శివనామ స్మరణలు మార్మోగాయి. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కని ప్రణాళికతో సురక్షితంగా యాత్రను నిర్వహించిన సొసైటీ వారికి ఈ యాత్రలో పాల్గొన్న భక్తులందరూ కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. ఎలాంటి లాభాపేక్ష, ఆడంబరాలు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవ, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వారిని ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కొనియాడారు.

---

CREDAI HYDERABAD PROPERTY SHOW 13TH EDITION
TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.

# రాష్ట్రాభివృద్ధిలో బిల్డర్లు భాగస్వాములే...

## క్రెడాయ్ 13వ ప్రాపర్టీ షోలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య (క్రెడాయ్) హైదరాబాద్ 13వ ప్రాపర్టీ షో మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో బిల్డర్లు కూడా భాగస్వాములేనన్నారు. బిల్డర్లు ఎంత వ్యాపారం చేస్తే రాష్ట్రం అంత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. బిల్డర్లను వ్యాపారస్తులుగా చూసే విధానాలకు స్వస్తిచెప్పి పరిశ్రమ అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుంటామని పొంగులేటి హామీ ఇచ్చారు.

రియల్ ఎస్టేట్ రంగం బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి జోరుగా సాగుతుందని అంటూ, రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా ప్రయత్నిస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట నిజమేనని, ఈ విషయంలో బిల్డర్లు తమ అనుభవాలను సలహాలు, సూచనల రూపంలో ఇస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని 360 డిగ్రీలలో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్, పాతబస్తీలో మెట్రో విస్తరణతోపాటు రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాను మరింత పెంచుతామని తెలిపారు. ఇన్నర్ రింగు, ఔటర్ రింగు, రీజినల్ రింగు రోడ్డులకు అనుసంధానంగా రేడియల్ రోడ్లు, లింకు రోడ్లు, అప్రోచ్ రోడ్లతో రహదారులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తమది ఫ్రెండ్లీ సర్కార్ అని, రియల్టర్లు అని, వ్యాపారులు అని వేర్వేరుగా చూడబోమని అన్నారు. ధరణిలో పెండింగ్‌లో దాదాపు తొమ్మిది లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, రెవెన్యూ లొసుగులను తొలగించి ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వం ఎన్నో విధ్వంసాలకు పాల్పడిందని, సామాన్యులకు కలిగిన ఇబ్బందులను కళ్లారా చూస్తున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రస్తుతం ధరణిలో లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిలో 5.8 లక్షల దరఖాస్తులను సహేతుక కారణాల్లేకుండానే తిరస్కరించారని విమర్శించారు. స్పెషల్ డ్రైవ్‌లతో గత వారం రోజులలో 80 వేల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించామని పొంగులేటి చెప్పారు. రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**అందుబాటు గృహాలపై దృష్టిసారించాలి....**


హైదరాబాద్‌లోనూ చుట్టుప్రక్కల సామాన్య, మధ్యతరగతి వర్గాల సొంతింటి కలను నిజం చేయాలంటే అందుబాటు గృహాలను నిర్మించాలి. చందన్‌వెల్లి, కొత్తూరు వంటి పలు ప్రాంతాలలో తయారీ రంగం అభివృద్ధి చెందింది. ఆయా ప్రాంతాలలో రూ.50 లక్షల లోపు ధర ఉండే అఫర్డబుల్ హౌసింగ్‌కు డిమాండ్ ఉంది. కానీ, స్థలాలు అందుబాటులో లేవు. ప్రభుత్వం చొరవ తీసుకొని రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను కల్పించడంతో పాటు స్థలాలను అందించాలని భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య (క్రెడాయ్) హైదరాబాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.ఐటీ, ఫార్మా రంగాలతో అభివృద్ధి పశ్చిమ హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైంది. ఓఆర్ఆర్ చుట్టూ స్థలాలను గుర్తించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ఈ ప్రాజెక్టులను నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఆయా గృహాలను విక్రయిస్తామని పేర్కొన్నారు. మహిళా గృహ కొనుగోలు దారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలను 6 శాతానికి తగ్గించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఈ పథకం అమలు చేశారని గుర్తు చేశారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డుల మధ్య రేడియల్ రోడ్లు, లింక్ రోడ్లను నిర్మించాలని కోరారు.


# WHY GACHIBOWLI?

ASBL LOFT

STARTING AT
₹1.8 Cr


## Hyd property market sees 11% increase in demand as per 2023 data




## Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

## Property rates in Gachibowli show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


'CHERRY-ON-THE-TOP'
AMENITIES
EVERYTHING AT YOUR DOORSTEP FOR MAXIMUM CONVENIENCE
ASBL
LOFT
Co-Working Spaces
For an effortless WFH experience so that you never lack productivity again
Guest Experience
Grand arrival in the luxurious lobby, spacious banquet hall and exceptional guest rooms
Practical Amenities
To make daily chores easier, we have a supermarket, salon, ATM, locker facilities and many more such amenities
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761